విలేకరులు కావలెను
పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం
కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా
ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885

Dr.PRK
# పవర్
పోరాడితే పోయెదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి,
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం
రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 317 | శనివారం 15 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4

# వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి

## జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

హైదరాబాద్, పవర్ న్యూస్

భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికి అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వాతంత్య దినోత్సవ వేడుకలతో యావత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్ సభ లో మొట్ట మొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని దాన్ని గౌరవించాలని కోరారు. 'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు.







## కుల వివక్ష చూపేవారిని అందరి ముందు ఉరి తీయాలి ఆ విధంగా చట్టం చేయాలి

- కుల వివక్షకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- రాజ్యాంగ విలువలను అవమానించే చర్యలను సహించేది లేదు: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

వరంగల్, ఆగస్టు 14, పవర్ న్యూస్





డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు, ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మల్లికార్జున్ ఖర్గే గారు వేదికపై కూర్చున్నారనే కారణంతో ఆ వేదికను బీజేపీ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అత్యంత అవమానకరమైన, కుల వివక్షను ప్రోత్సహించే చర్య అని తీవ్రంగా ఖండించారు. కులం పేరుతో ఒక వ్యక్తిని అవమానించడం, ఒక వేదికను "అపవిత్రం"గా పేర్కొని శుద్ధి చేయడం భారత రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, గౌరవం, సామాజిక న్యాయం వంటి విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఇలాంటి కుల వివక్ష చర్యలకు పాల్పడే వారిపై ప్రస్తుత చట్టాలను కఠినంగా అమలు చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలకు వీలు కల్పించే ప్రత్యేక చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావాలని డాక్టర్ రామకృష్ణ డిమాండ్ చేశారు. నేరం తీవ్రతను బట్టి చట్టప్రకారం కఠినమైన శిక్షలు, అవసరమైతే జీవితకాల కారాగార శిక్ష విధించేలా చట్టపరమైన చర్యలు ఉండాలని కోరారు. భారతదేశం రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య దేశమని, కుల వివక్షకు, అంటరానితనానికి, సామాజిక అవమానాలకు ప్రజాస్వామ్య సమాజంలో ఎలాంటి స్థానం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళమెత్తాలని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.

# తలరాతలను మార్చే మార్గం విద్య ఒక్కటే



కుల మతాలకు అతీతంగా అందరికీ ఒకే చోట విద్య

కులవృత్తుల పేరుతో బీసీ ఎస్సీ ఎస్టీలను

విద్యకు దూరం చేసిన కేసీఆర్

సర్టిఫికెట్ ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని వ్యాఖ్యలు..

పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్

హైదరాబాద్, పవర్ న్యూస్

చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువు కోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇపడు అద్భుతంగా మారిందని చెప్పారు. ఇంతకాలం తర్వాత కూడా పూలేను ఆదర్శ పురుషుడిగా గుర్తిస్తున్నామంటే ఆయన ఆలోచనల గొప్పతనం అర్థమవుతోందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం జ్యోతిబా పూలే ఆలోచనలను కొనసాగిస్తోందని తెలిపారు. కుల నిర్మూలన, సామాజిక చైతన్యం సాధించాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ నుంచి విద్యార్థులకు బ్రేకఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పారదర్శకంగా అమలు చేస్తామని, ముందుగానే నిధులు అందించే విధానాన్ని తీసుకొస్తు న్నామని చెప్పారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏ కళాశాలా అడ్డుకోలేని విధంగా చర్యలు చేపడుతున్నామని రేవంత్ ..మిగతా 2లో

# దేశ చరిత్రలో తొలిసారిగా జనగణనలో కులగణన

## రెండో దశలో 40 ప్రశ్నలు ఖరారు

హైదరాబాద్, పవర్ న్యూస్

దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జనగణన 2027' ప్రక్రియలో అత్యంత కీలకమైన అడుగు పడింది. జనాభా సేకరణ (పాపులేషన్ ఎన్యుమరేషన్) రెండో దశలో భాగంగా ప్రజలను అడగబోయే 40 ప్రశ్నల పూర్తి జాబితాను కేంద్ర ప్రభుత్వం శు క్రవారం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించింది. ఈసారి జనాభా లెక్కల్లో భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సమగ్ర కుల గణన చేపడుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.



# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు

- డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం..ప్రచారం
- మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలకు రూ. 2,100 కోట్ల అంచనా
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

2



# Strict Action Against Those Who Practiced Caste Discrimination on Mallikarjuna Kharge ji “Those who engage in caste discrimination must face the strictest punishment”“There should be strong laws to prevent caste discrimination”“We will not tolerate acts that insult the values of the Indian Constitution,” said





## Dr. Perumandla Ramakrishna

**Warangal, August 14:**

A programme was held under the leadership of DCC President Inugala Venkatram Reddy, with MLA Nayani Rajender Reddy, MP Dr. Kadiyam Kavya, and MLA Nagaraju participating as chief guests.Speaking on the occasion, senior Congress leader and Chairman of Ramakrishna Charitable Trust, Dr. Perumandla Ramakrishna, strongly condemned the alleged act of BJP leaders sprinkling turmeric water to “purify” the stage because Congress Party President and Rajya Sabha Member Mallikarjun Kharge had sat on it.He described the incident as highly insulting and as an act that promotes caste discrimination.Dr. Ramakrishna said that humiliating a person in the name of caste and describing a stage as “impure” and then attempting to purify it are completely against the constitutional values of equality, dignity, social justice and human rights guaranteed by the Constitution of India.He demanded that the existing laws against caste discrimination be implemented strictly and that Parliament introduce stronger legal provisions to ensure that such incidents are not repeated in the future. Depending on the seriousness of the offence, he called for stringent punishment under law, including life imprisonment in the most serious cases, where legally warranted.He further stated that India is a constitutional democracy and that there should be no place for caste discrimination, untouchability or social humiliation in a democratic society.Dr. Perumandla Ramakrishna called upon every citizen to raise their voice against caste discrimination and to protect the spirit and values of the Indian Constitution.He emphasized that the dignity of every individual must be respected, and no person should be discriminated against on the basis of caste.

# తలరాతలను మార్చే మార్గం విద్య ఒక్కటే

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. సర్టిఫికెట్ ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని ఆయన స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నర్సింగ్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైఫండ్ ఇస్తున్నామని చెప్పారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కేవలం మార్కులు, డిగ్రీలు సరిపోవని, నైపుణ్యాలూ అవసరమని అన్నారు. గ్రూప్-1 నియామకాల్లో బీసీలకు పెద్ద సంఖ్యలో అవకాశాలు లభించాయని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. సిరాజ్, నిఖజ్, దీప్తి వంటి క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎంత బాధ్యతగా ఆలోచిస్తారో, తానూ అంతే బాధ్యతగా ఆలోచిస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకొస్తే నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. సామాజిక చైతన్యంతో తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. మాదిగలు దశాబ్దాలుగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించామని చెప్పారు. దేశంలో బీసీ జనగణన చేపట్టడానికి ఎవరూ ధైర్యం చేయలేదని, బ్రిటిష్ పాలన తర్వాత తొలిసారిగా బీసీల లెక్క తేల్చామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలోనే కులగణన పూర్తి చేశామని తెలిపారు. కులగణనలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులు పాల్గొనకుండా వ్యతిరేకించారని ఆరోపించారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలు, అవకాశాలు కల్పించాలంటే వారి జనాభా లెక్కలు తెలియాలని, అందుకే కులగణన చేపట్టామని సీఎం వివరించారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలను గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలని, చెపలు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని చెప్పిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీసీలు చదువుకుని ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా అని ప్రశ్నించారు. 'చదువు ఒక్కటే తలరాతలను మారుస్తుంది. చదువు ఒక్కటే పరిష్కారం.. అదే మార్గం' అని సీఎం అన్నారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలపడానికి విద్యే మార్గమని పేర్కొన్నారు.

జ్యోతిబా ఫూలే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని, డాక్టర్లు,



ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే బాధ్యత తనదేనన్నారు. 'మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకే ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా ఫులే విధానాలను కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలు ఒకే చోట చదువు, జీవించడం ద్వారా కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఏటా రూ.2,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ముందే జమ చేస్తున్నాం. ఈ ఏడాది నుంచే దీన్ని అమల్లోకి తెచ్చాం. కళాశాలల్లో ప్రవేశాలు పొందాక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే నెల రోజుల్లో ఫీజు జమ అవుతుందన్నారు.



# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు

హైదరాబాద్, పవర్ న్యూస్

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీ స్ట్రక్చర్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులుండగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించన్నట్లు చెప్పారు.

ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, వాటి సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకు రావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్సులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్సలకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజక వర్గాల్లోనూ వీలైనంత త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో నగరంలో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలున్నాయి. వీటిని విద్యుత్తు వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1.50లక్షల సబ్సిడీ అందించాలని క్యాబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హిల్ట్ పాలసీ దరఖాస్తుల గడువును మరో 3 నెలలు పొడిగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్-2 పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందనుంది. గూడెం దొడ్డి పంప్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# ప్రభుత్వ ఐటీఐ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు





## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్, ఆగస్టు 14 / పవర్ దినపత్రిక:**
ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

?అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించిన ఈ ఐటీఐకి నూతన భవనం అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే మరో 50 సంవత్సరాల పాటు విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్య, శిక్షణ అందించేలా రూ.25 కోట్లు మంజూరు చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు. ఐటీఐ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తాను నాలుగు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశానని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించి, ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రూ.25 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

**యువతకు ఆధునిక స్కిల్ ట్రైనింగ్:**
వరంగల్‌లో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమలు, రైల్వేలు, ఇతర సంస్థల్లో అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు.ప్రత్యేకంగా రైల్వే రంగంలో భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలను గురించి, వాటికి అవసరమైన స్కిల్స్ ను ఐటీఐలోనే అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు.నోటిఫికేషన్లు వచ్చిన సమయంలో స్థానిక యువతకు అవసరమైన అర్హత, నైపుణ్యం ఉండేలా ముందుగానే శిక్షణ అందించాలన్నారు.

?ఐటీఐతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునిక సాంకేతిక విద్య కేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని నాయిని తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను అందించి, చదువు పూర్తయ్యే నాటికే ఉద్యోగానికి అవసరమైన శిక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



## జర్నలిజం ఎంతో పవిత్రమైనది..

### ప్రజల పక్షాన నిలిచి వార్తలు రాయాలి: డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి

**(పరకాల -నడికూడ / పవర్ దినపత్రిక):**
ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, సమాజ శ్రేయస్సును కాపాడటంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. జర్నలిజం ఎంతో పవిత్రమైనదని, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన నిలిచి వార్తలు రాయాలని సూచించారు. నడికూడ మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్‌హాల్‌లో నూతన ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

నడికూడ మండలంలోని జర్నలిస్టులంతా ఒకే తాటిపైకి వచ్చి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్న ఆయన, జర్నలిస్టుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజానికి మేలు జరిగేలా పాత్రికేయులు పనిచేయాలని కోరారు. అనంతరం ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడు, కార్యదర్శితో పాటు కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఖర్గే పాల్గొన్న సభ ప్రాంగణాన్ని శుద్ధి చేయడం దళిత జాతిని అవమానపరచడమే

### వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అయూబ్, ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్,ఆగస్టు 14( పవర్ దినపత్రిక ):**
ఉత్తరాఖండ్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభ ప్రాంగణాన్ని బిజెపి నాయకులు గంగాజలంతో శుద్ధి చేయడం దళిత జాతిని అవమానపరచడమే నని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అయూబ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎండి అయూబ్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి వెంకట్రామ జంక్షన్ నుండి కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ వరకు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఖార్గె అడుగుపెట్టిన స్థలాన్ని శుద్ధి చేయడం అంటరానితనం కుల వివక్షకు నిదర్శనం అన్నారు. బిజెపి కుల దురహంకార, దళిత వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజలు కులవృక్షకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సూరారపు నిరంజన్, పసునూరి భాస్కర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దుపాకి సంతోష్, రాజనాల శ్రీహరి, 17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి శ్రావణ్ కుమార్, వివిధ డివిజన్ల అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కాకతీయ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో ప్రథమ బహుమతి సాధించిన 'మహారాణి రుద్రమదేవి' చారిత్రక పద్య నాటకం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి అభినందనలు తెలిపిన ప్రతినిధులు

**హన్మకొండ / పవర్ దినపత్రిక:**
శ్రీ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ తిరుపతి వారి గరుడ అవార్డ్ 2026 జాతీయ స్థాయి నాటక పోటీలలో కాకతీయ నాటక కళాపరిషత్ వరంగల్ 'మహారాణి రుద్రమదేవి' చారిత్రక పద్య నాటకం ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు రాధారపు సంజీవరెడ్డి గారు శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారిని సుబేదారిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రథమ బహుమతి వచ్చిన సందర్భంగా వారికి ఎమ్మెల్యే గారు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వర్ధన్నపేట నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**కడిపికొండ / పవర్ దినపత్రిక:**
వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు. శుక్రవారం కడిపికొండలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలో జరుగుతున్న మూలవిరాట్ విగ్రహ జీర్ణోద్ధరణ పూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు.

## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ 'టిమ్స్'.. 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

**మొదట 582 పడకలతో సేవలు**

**అక్టోబర్‌కు పూర్తిస్థాయిలో అందుబాటు**

హైదరాబాద్, పవర్ న్యూస్

నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్) ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు. మొత్తం 1082 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో సేవలను ప్రారంభించనున్నారు. మిగిలిన 500 పడకలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, రోజూ 200 నుంచి 250 మంది వరకు రోగులు చికిత్స పొందుతున్నారు.






# 'భోగి' క్లైమాక్స్.. మాస్ ఫీస్ట్!

**భారీ యాక్షన్ షెడ్యూల్ పూర్తి ఈ నెల 28 నే రిలీజ్**

శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. తాజాగా చిత్రబృందం మరో భారీ యాక్షన్ షెడ్యూల్‌ను పూర్తి చేసింది. క్లైమాక్స్ షెడ్యూల్ ముగిసిన రెండు వారాల్లోనే మరో షెడ్యూల్‌ను పూర్తి చేయడం విశేషం. షూటింగ్ పూర్తయిన విషయాన్ని దర్శకుడు సంపత్ నంది 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. సినిమాలోని ప్రతి ఫ్రేమ్‌లో శర్వానంద్ కష్టం కనిపిస్తోందని ప్రశంసించారు. సినిమా రోజురోజుకూ మరింత భారీగా, కఠినంగా, ఆసక్తికరంగా మారుతోందని తెలిపారు. యాక్షన్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్, సినిమాటోగ్రాఫర్ కిశోర్‌కుమార్‌తో పాటు మొత్తం చిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

### 22 రోజుల పాటు క్లైమాక్స్ షూట్

'భోగి' క్లైమాక్స్ షూటింగ్‌ను జులైలో ఏకధాటిగా 22 రోజుల పాటు నిర్వహించారు. ఈ కీలక షెడ్యూల్ కోసం చిత్రబృందం దాదాపు మూడు నెలల పాటు సన్నాహాలు చేసింది. ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్‌కుమార్ మన్నె రూపొందించిన భారీ సెట్‌లో కీలక యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించారు. ఈ షెడ్యూల్‌లో 800 మందికిపైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. భారీ యాక్షన్ సన్నివేశాలతో క్లైమాక్స్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది.'గంగ'గా శర్వానంద్ ఈ సినిమాలో శర్వానంద్ 'గంగ' అనే శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. అనుపమ 'కందుల సులోచన రాణి' పాత్రలో కనిపించనుండగా.. డింపుల్ హయతి 'మందారం' పాత్రను పోషిస్తున్నారు. భోగి' చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# శ్రియా రెడ్డి.. గ్లామర్ ట్రీట్ !

గతంలో పొగరు, అమ్మ చెప్పింది, అప్పుడప్పుడు లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చి అలరించిన శ్రియా రెడ్డి సుమారు పదేళ్ల తర్వాత సలార్ సినిమాలో సిల్వర్ స్క్రీన్ పై కనిపించి అందరినీ మెస్మరైజ్ చేశారు. చాలా గ్యాప్ తర్వాత శ్రియా మళ్లీ సలార్ సినిమాలో కనిపించడంతో ఆమె నటనకు, స్క్రీన్ ప్రెజెన్స్ కు ఆడియన్స్ నుంచి చాలా ప్రశంసలొచ్చాయి. ఓజిలో కీలకపాత్రలో శ్రియారెడ్డి కాగా పవన్ కళ్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో వస్తోన్న ఓజీ సినిమాలో కూడా శ్రియా రెడ్డి కీలక పాత్రలో నటించింది. దీంతో వరుసగా ఆమెకు ఆఫర్లు వస్తున్నాయి.. అభిమానులకు మరింత దగ్గరయ్యేందుకు తరచు ఫోటో షూట్ లు చేసి తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నది. తాజాగా షోల్డర్ మినీ డ్రస్ తో ఉన్న ఫోటోను పోస్ట్ చేసింది.. ఆరమోడ్పు కన్నులతో హాట్ హాట్ గా ఉన్న ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.





# ప్రేమలుతో మారిన మమితా రేంజ్!

సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్ల కెరీర్‌ను ఒక్క సినిమా పూర్తిగా మార్చేస్తుంది. అలాంటి వారిలో మమితా బైజు ముందుంటుంది. మలయాళంలో పలు సినిమాల్లో నటించిన ఆమెకు 'ప్రేమలు' ఊహించని స్థాయిలో క్రేజ్ తీసుకొచ్చింది.

### 'ప్రేమలు'తో భారీ క్రేజ్

2024లో విడుదలైన 'ప్రేమలు'లో నస్లెన్‌కు జోడీగా 'రీను' పాత్రలో మమితా బైజు సహజమైననటన,క్యూట్ లుక్స్, ఎక్స్‌ప్రెషన్స్‌తో ఆకట్టుకుంది. సినిమా ఘన విజయం సాధించడంతో దక్షిణాదిలో, ముఖ్యంగా యూత్‌లో ఆమెకు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది.

### వరుస అవకాశాలు

'ప్రేమలు' తర్వాత మమితా ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. అనంతరం 'కర', 'డ్యూడ్', 'జననాయకన్' వంటి క్రేజీ ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కాయి. ప్రస్తుతం సూర్య, మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న విశ్వనాథ్ & సన్స్ తో ఆమె తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యే అవకాశం ఉంది. దీంతో మలయాళంతో పాటు తెలుగులోనూ ఆమె క్రేజ్ మరింత పెరగనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

**సోషల్ మీడియా లో వైరల్**

# ఖుషీ కపూర్.. గ్లామర్‌తో మెస్మరైజ్!

బాలీవుడ్‌లో యంగ్ ఫ్యాషన్ ఐకాన్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఖుషీ కపూర్ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో సోషల్ మీడియాలో సందడి చేసింది. ప్రముఖ సెలబ్రిటీ స్టైలిస్ట్ మోహిత్ రాయ్ షేర్ చేసిన ఫొటోల్లో ఖుషీ రోజ్ పెటల్ రంగు డిజైనర్ డ్రెస్‌లో రాయల్, క్లాసిక్ లుక్‌లో మెరిసిపోయింది.

### తరుణ్ తహిలియాని డిజైన్‌లో..

ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని రూపొందించిన ఔట్‌ఫిట్‌లో ఖుషీ ఆకట్టుకుంది. దీనికి రాయల్ జ్యువెలరీ, డిజైనర్ హ్యాండ్‌బ్యాగ్‌ను జత చేసింది. ఫొటోగ్రాఫర్ డిర్క్ అలెక్సాండర్ ఈ ఫొటోషూట్‌ను తెరకెక్కించారు.

### ఫ్యాన్స్ ఫిదా

ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే వైరల్‌గా మారాయి. ఖుషీ లుక్‌పై అభిమానులు, నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. 'సో గార్జియస్', 'వెరీ బ్యూటిఫుల్', 'రెడ్ రోజ్' అంటూ కామెంట్లు చేస్తూ పోస్టును మరింత వైరల్ చేశారు.





# మూడేళ్ల ప్రేమ మూడు జన్మల నరకం

## కన్నీటితో అనుపమ బ్రేకప్ స్టోరీ

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ తన గత రిలేషన్‌షిప్‌పై సంచలన విషయాలు వెల్లడించింది. రెండేళ్ల పాటు ఒక వ్యక్తితో రిలేషన్‌లో ఉన్న సమయంలో 'నార్సిసిస్టిక్ అబ్యూజ్'కు గురయ్యానని, శారీరకంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని తెలిపింది.

### ప్రేమ పేరుతో ఆంక్షలు

తన దుస్తులు, సోషల్ మీడియా పోస్టులు, సినిమాల ఎంపిక విషయంలోనూ ఆ వ్యక్తి ఆంక్షలు విధించేవాడని అనుపమ చెప్పింది. నటనకు స్వస్తి పలకాలని ఒత్తిడి తెచ్చేవాడని తెలిపింది. పరిచయమైన మూడు నెలల్లోనే ఎంగేజ్‌మెంట్, పెళ్లి చేసుకోవాలని అతడి కుటుంబం ఒత్తిడి తెచ్చిందని వెల్లడించింది.

### డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా

ఆ బంధంలో స్వేచ్ఛ లేకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని అనుపమ తెలిపింది. డిప్రెషన్, ఆందోళనతో బరువు తగ్గానని, షూటింగ్ సమయంలో క్యారవాన్‌లో ఒంటరిగా ఏడ్చేదాన్నని, పానిక్ ఎటాక్స్ కూడా ఎదుర్కొన్నానని చెప్పింది. ఆ వ్యక్తి తనను 'డ్రాగన్' సినిమా ప్రమోషన్స్‌కు కూడా వెళ్లనివ్వలేదని వెల్లడించింది.చాలా కాలం తర్వాత ఆ మానసిక గాయం నుంచి కోలుకున్నానని, తన అనుభవం ఇతరులకు హెచ్చరికగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను బయటపెట్టినట్లు అనుపమ స్పష్టం చేసింది.